
నవభూమి
నల్లగొండ
అనుబంధం
26 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in



# శివరాత్రికి ముస్తాబవుతున్న ఆలయాలు



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 24:-** మిర్యాలగూడ పట్టణంలో బోటింగ్ పార్కులోని చాయ రామలింగేశ్వర స్వామి ఆలయం, మెయిన్ బజార్ లో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ దేవి సమేత మల్లికార్జున స్వామి ఆలయం ( శివాలయం)లో లోక కళ్యాణం కోసం స్వామి వారికి నిర్వహించే శాంతి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ బండారు కుశలయ్య తెలిపారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం తెల్లవారుజామునుండి అభిషేకాలు ప్రారంభమయ్యాయని, రాత్రి ఏడు గంటల నుండి ఆంధ్ర నాట్యమండలి వారి ప్రదర్శన కార్యక్రమం నటరాజ సంగీత కళా పీఠం శివాలయం నాట్య గురు భూషణ్ మారెళ్ళ వేణుగోపాలశర్మ చే ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాత్రి 10-30 గంటలకు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ దేవి సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం శివాలయం అర్చకులు వెల్లటూరి అంజిబాబు, ఉమా మహేష్, పురోహిత మిత్ర భైరవభట్ల లక్ష్మీనారాయణ శర్మచే నిర్వహించబడతాయని తెలిపారు. కన్నుల పండుగగా నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ నెల 27న ఎస్విటి. అగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యం వారిచే అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆయన వెంట ఉత్సవ కమిటీ సభ్యులు బొగ్గరపు మట్టయ్య, జయిని రవి, ఏచూరి లక్ష్మీనరసింహారావు ఉన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని శివాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. ప్రసిద్ధ సంగమ క్షేత్రమైన వాడపల్లిలోని శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు, అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణ తీరం వెంట బౌద్ధంపాడులో ఉన్న శివ పంచాయతన ఆలయాలు, వేములపల్లి మండలంలోని ఆమనగల్లు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం, మిర్యాలగూడ పట్టణంలో ఉన్న శివాలయాలను అధికారుల పర్యవేక్షణలో ఆలయ కమిటీ సభ్యులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కృష్ణ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అడవిదేవులపల్లి పంచాయతన ఆలయాల విశిష్టత అడవిదేవులపల్లి మండలంలో తెలుగు రాష్ట్రాలలో అరసవెల్లి తర్వాత సూర్యదేవాలయం కలిగిన ఏకైక ప్రాంతం ఇక్కడ ఉంది. ఒకప్పుడు బౌద్ధులకు ఆరామంగా విరాజిల్లిన ఇక్కడకి ప్రతి పర్వదినంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి దైవ దర్శనం చేసుకుంటారు. ఈ రెండు క్షేత్రాలకు చేరుకునేందుకు బస్సు, రైలు మార్గాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని సౌకర్యాలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన
- సెక్టోరీయల్ ఆఫీసర్ హరిబాబు, పోలీసు ఇన్స్పెక్టర్ నాగార్జున



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 25:-** వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు మిర్యాలగూడ పట్టణంలో రెండు పోలింగ్ కేంద్రాలైన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం, జిల్లా పరిషత్ బకాల్వాడ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ ఆఫీసర్, మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున మంగళవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం హరిబాబు అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లోని పోలింగ్ కేంద్రాలు హరిబాబు పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కెమెరా నిఘాలో పోలింగ్ జరగనుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో తాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, బల్బులు, ఫ్యాన్స్ లేని చోట ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పోలింగు కేంద్రాల వద్ద పోలీస్ భారీ బందోబస్తు, 144 సెక్షన్ అమలులో ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఠాకూర్ రామకృష్ణలున్నారు.



## కేపీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ విడుదల

### కట్టకొమ్ము గూడెం బైపాస్ రోడ్డులో మార్చి 2న 2 రాష్ట్రాల క్రికెట్ టోర్నమెంట్

### ప్రతిష్టాత్మకంగా కేపీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్



**కోదాడ ఫిబ్రవరి 25 (నవభూమి ప్రతినిధి)** పట్టణంలోని కట్ట కొమ్ము గూడెం బైపాస్ రోడ్డులో మార్చి 2 నుండి 7 వరకు నిర్వహించే కేపీఎల్ సీజన్ 2 కోదాడ బైపాస్ టీం 2 ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను వారు విడుదల చేసి మాట్లాడారు. టోర్నమెంట్ టెన్నిస్ బాల్ తో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్ కు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి క్రీడాకారుల జట్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. క్రీడా ప్రారంభకులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రంగిశెట్టి వెంకటప్పయ్య 50116, ద్వితీయ బహుమతి కత్రం శ్రీకాంత్ రెడ్డి 30, 116, తృతీయ బహుమతి షేక్ మస్తాన్ 20116, చతుర్ద బహుమతి 10116 రాజస్థాన్ మిత్రబృందం అందజేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 8790515905, 9705218623, 8074243294 నంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఎస్కె అలీమ్ ,లగాన్ టీం కెప్టెన్ దస్తగిరి, సీనియర్ క్రీడాకారులు నాని, లాజర్, నిస్సార్, కోటా సతీష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంకురార్పణతో మొదలైన మహా శివరాత్రి వేడుకలు

### నేడు మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవం

**కోదాడ ఫిబ్రవరి 25(నవభూమి ప్రతినిది)** మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో వేంచేసి ఉన్న ప్రాచీన భ్రమరాంబా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఐదు రోజులపాటు జరగనున్న మహా శివరాత్రి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలతో దేవాలయ ఆవరణ మామిడి తోరణాలతో అలంకరించారు. తదుపరి గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షా ధారణ, పంచ గవ్యప్రాసన, అఖండ స్థాపన, మండపారాధ, అంకురార్పణ అనంతరం ధ్వజారోహణ, వృషభ ముద్దలు వంటి వైదిక క్రతువులు నిర్వహించారు. రేపు తెల్లవారుజాము నుండే నిత్య అభిషేకాలు తదుపరి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, కళ్యాణ మూర్తులకు నదీజలాలు, సుగంధ ద్రవ్యాలతో నవకలశ అభిషేకం, నూతన పట్టు వస్త్రాల అలంకరణ, హెూమం జరుగును. రాత్రి 8గం ల నుండి స్వామివారి కళ్యాణోత్సవం జరుగుతుందని కోదాడ పరిసర ప్రాంత ప్రజలు మేల్లచెర్వుతో పాటు మార్గంలో ఉన్న ఈ ప్రాచీన దేవాలయాన్ని సందర్శించాలని దేవాలయ కమిటీ చైర్మన్ యాదా శ్రీనివాసరావు తెలిపారు. భక్తుల సౌకర్యార్ధం, పెరుగుతున్న ఎండ తీవ్రతలకు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా టెంట్లు, మంచినీటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వామివార్లకు నూతన పట్టు వస్త్రాలు యాదా శ్రీనివాసరావు మీనా, ఉపేందర్ సంగీత దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ అమరనాయుని వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, చిల్లా వేంకటేశ్వర్లు, అమరబోయిన నాగరాజు, మునగ మధు, నామాల లక్ష్మీనారాయణ, ముక్కా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



### ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు

# సద్వినియోగం చేసుకోవాలి

◆ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు మిడ్ డే మీల్స్:ఎమ్మెల్యే బిఎల్ఆర్






**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 25:-** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు ముఖ్యంగా పేదలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిర్యాలగూడ లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ స్టార్ హాస్పిటల్స్ మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. హాస్పటల్ యాజమాన్యం వేలాది రూపాయలతో కూడిన వైద్య పరీక్షలను ఉచిత శిబిరాలు నిర్వహించి చేయడం అభినందనీయమన్నారు. పట్టణంలోని ఎంఆర్సిఆర్ స్మారక గ్రంథాలయంలో ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతలో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారే ఉన్నారని మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి సహకరించలని రైస్ మిల్లర్స్ కు కోరగా మిల్లర్స్ అసోసియేషన్ సానుకూలంగా స్పందించి ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో భోజనం అందిస్తామన్నారు. శిబిరంలో బిపి, ఇసిజి పరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు నార్మల్ ఫలితాలు వచ్చాయి. శిబిరంలో ఏర్పాటు చేసిన విభాగాలను ఆయన పరిశీలించారు. రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షుడు కర్నాటి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రేపాల మధుసూదన్, స్థానిక మిల్లర్స్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఘంట అశోక్ రెడ్డి, లింగయ్య, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, హాస్పిటల్ సిఒఓ భాస్కర్ రెడ్డి, డాక్టర్లు ఎం.ప్రవీణ్, ఎం.కృష్ణా, రామకృష్ణప్రసాద్, కె.అనిత, కళ్యాణ్, వంశీ, శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ డైమండ్ మాసెట్టి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షులు లింగయ్య, గుడిపాటి నవీన్, క్లబ్ కార్యదర్శి జొన్నలగడ్డ మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు షేక్ అబ్దుల్లా, ఎంఎ.సలీం, గుండా గోపాలకృష్ణ, కె.అనంతరెడ్డి, ఏచూరి మురహరి, భాగ్యలక్ష్మి, బిఎం.నాయుడు, పాల్గొన్నారు.



# అసలేం జరుగుతోంది?

**నార్కట్‌పల్లి, (నవభూమి ప్రతినిధి):** జిల్లాలో ప్రసిద్ధ శైవక్షేత్రమైన చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అసలేం జరుగుతోందనే చర్చ మొదలైంది. నల్లగొండ ఆర్‌డీవో రెండు సార్లు ఆకస్మిక తనిఖీ చేయడంతో పాటు మళ్లీ వస్తానని రికార్డులు తనిఖీ చేస్తానని చేసిన ప్రకటనతో ఈ చర్చ మరింత పెరిగింది. దేవస్థానంలో ఇటీవల పూ ర్తయిన ఉత్సవాల ఏర్పాట్ల నిమిత్తం నిర్వహించిన సన్నాహక సమావేశం రోజునే కొందరు కలెక్టర్‌కు పలు అంశాలపై ఫిర్యాదు చేయగా దాని పర్యవసానమే ఆర్‌డీవో రికార్డుల తనిఖీ చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో ప్రధానంగా వివిధ టెండర్ల నిర్వహణ... బకాయిల పైనే ప్రధానంగా ఫిర్యాదులు వచ్చేవి. ఇపుడు ప్రతీ విభాగానికి సంబంధించి క్షుణ్ణంగా ఆర్డీవో రికార్డులు పరిశీలించడం వెనుక అసలు మతలబు ఏమిటనేది ప్రశ్నగా మారింది. దేవస్థానంలో నిర్వహించిన కొన్ని టెండర్లు ఒకే వ్యక్తికి రావడంపై కూడా ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచారం. సివిల్ కాంట్రాక్టర్ లైసెన్సు ఉన్న వ్యక్తికి జాతర లైటింగ్ కాంట్రాక్ట్ ఎలా ఇస్తారంటూ టెండరు వేసిన పోటీదారుల్లో అర్హత గల ఓ టెండరు దారుడు ప్రశ్నించి పై అధికారులకు కూడా మౌఖికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అప్పుడు డీఆర్‌డీఏ పీడీ: గతంలో కలెక్టర్‌గా నారాయణరెడ్డి ఉన్నప్పుడు కూడా ఇదే రకమైన ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో చెర్వుగట్టు క్షేత్రంపై దృష్టి పెట్టిన నారాయణరెడ్డి డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డికి చెర్వుగట్టు పర్యవేక్ష ణ బాధ్యతలకు సంబంధించి మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఆయన ఆలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి దేవస్థాన నిర్వహణ లోపాలను గుర్తించారు. రెండు పర్యాయాలు ప్రత్యేకంగా ఆలయాన్ని సందర్శించి దేవస్థాన పాలనా వ్యవహారాల్లో కొంత మార్పులను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుండగానే ఆయన అనారోగ్యానికి గురయ్యారు. దీనికి తోడు కలెక్టర్ నారాయణరెడ్డి కూడా రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఇప్పుడు ఆర్డీవో: ప్రస్తుతం దేవస్థానంలో పాలన గాడితప్పి అవకతవక లు జరిగాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో గత కలెక్టర్ నారాయణరెడ్డి మాదిరిగానే ప్రస్తుత కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా ఆర్డీవోను పంపి రికార్డులను తనిఖీ చేయాలని ఆదేశించింది. రెగ్యులర్ సిబ్బంది తక్కువగా ఉండటంతో ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించుకున్నారు. ఈ విషయంలో కూడా కొన్ని ఆరోపణలు అధికారులకు చేరాయి. దీంతో రికార్డుల తనిఖీ సమయంలో తన దృష్టికి వచ్చిన రికార్డుల నిర్వహణ తీరును ఆర్డీవో నోట్ చేసుకున్నారు. కింది స్థాయి సిబ్బంది తప్పు చేస్తే ఆ తప్పుకు బాధ్యత వహించాల్సి వస్తుందన్న విషయం తెలియదా అంటూ ఆర్డీవో వ్యాఖ్యానించడం పై ఏం జరుగుతుందోనన్న ఆందోళన దేవస్థాన సిబ్బందిలో నెలకొంది.



## పోచంపల్లిని సందర్శించిన ప్రగతి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 25** హైదరాబాదులోని స్టార్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రగతి డిగ్రీ కాలేజ్ ఆఫ్ ఉమెన్స్ లో చదువుతున్న నూట ఎనభై మంది విద్యార్థులు మంగళవారం చేనేత క్షేత్ర పర్యటన మొత్తం పోచంపల్లిని సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక టూరిజం పార్కులో చేనేత మ్యూజియం ని సందర్శించి అనంతరం చేనేత కార్మికుల గృహాలను సందర్శించి చేనేత కళ నైపుణ్యాన్ని తిలకించారు. ఈ సందర్భంగా స్టార్స్ సంస్థ ఫౌండర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా హైదరాబాదులోని ఐదువేల కళాశాలలో ప్రతినిత్యం విద్యార్థులకు నూతన నైపుణ్యాల మీద అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నమని అందులో భాగంగా పోచంపల్లి చేనేత క్షేత్ర పర్యటన వచ్చామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పరిధినిధులు ఆరిఫ్, అస్నం, ఆజం, అధ్యాపక బృందం కృష్ణవేణి, అనురాధ ,అమృత, చంద్రావతి ,మార్గదర్శకలుగా గైడ్ గా గునిగంటి సుభాష్ అన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అడవిదేవులపల్లి

### పోలింగ్ కేంద్రంలో 8 ఓటర్లకు 8 మంది సిబ్బందితో బందోబస్తు

**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 25:-** వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి మండల పోలింగ్ కేంద్రంలో 8 మంది ఉపాధ్యాయ ఓటర్లుండగా పోలింగ్ కోసం ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక ఎపిఓ, పోలింగ్ క్లర్క్, మైక్రో అబ్జర్వర్, ఒక ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుల్స్ తో బందోబస్తు నిర్వహించనున్నారు. మిర్యాలగూడ పట్టణం జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం నంబర్ 181లో 355 మంది ఓటర్లు, బకాల్వాడ జడ్పి హైస్కూల్ పోలింగ్ కేంద్రం నంబర్ 182లో 456, దామరచర్ల మండల కేంద్రం లోని పోలింగ్ కేంద్రం నెంబర్ 183లో 56 మంది ఓటర్లు, అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 184లో 8 మంది, వేములపల్లి మండలంలో 45 మంది ఓటర్లు, మాడుగులపల్లి మండలంలో 32 మంది ఓటర్లు, త్రిపురారం మండలంలో 77 మంది ఓటర్లు, నిడుమనూరు మండలంలో 49 మంది ఓటర్లు, హాలియా ( అనుముల) మండలంలో 91 మంది ఓటర్లు, పెద్దవూర 103 మంది ఓటర్లు, తిరుమలగిరి సాగర్ మండలంలో 42 మంది ఓటర్లు తమ ఓటును ఈ నెల 27న వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ భారీ బందోబస్తు, 144 సెక్షన్ అమలులో ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.




## మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల పారిశుధ్యం తదితర పనులు

### మున్సిపల్ కమిషనర్ యూసుఫ్



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 25:-** మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల 26న మహాశివరాత్రి వేడుకల సందర్భంగా మెయిన్ బజారులోని శివాలయం, చైతన్యనగర్ బోటింగ్ పార్కులోని చాయరామలింగేశ్వర స్వామి ఆలయం తదితర ఆలయాల ఏర్పాట్లు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ మంగళవారం విలేఖరులకు తెలిపారు. ఆయా ఆలయాల వద్ద ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేస్తున్నామని, బ్లీచింగ్ పౌడర్ దారులకు ఇరువైపులా చలామని తెలిపారు. ఆలయాల సమీపంలో చెత్తా చెదారం పేరుకో పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించామని తెలిపారు. ఆయా ఆలయాల దారుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా శనివారం నుండి రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం కానున్నవని ఆయా మస్జిదుల వద్ద పారిశుధ్య పనులు చేయాలని ఆదేశించామని తెలిపారు. ఆస్తి పన్ను వసూలు ఇప్పటివరకు 27 శాతం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన వెంట డిఇఇ వెంకన్న, టీపిఓ సోమయ్య, టిపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి ఉన్నారు.

## వినియోగదారుల చట్టం గురించి ప్రజలకు సంఘాలు అవగాహన కల్పించి చైతన్య పర్చాలి

### డిఎస్ఓ వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 25:-** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వినియోగదారుల రక్షణ చట్టం - 2019 గురించి అవగాహన కల్పించేందుకు వినియోగదారుల సంఘాలు కృషి చేయాలని, చైతన్య పర్చాలని మంగళవారం నల్లగొండ జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రతిస్పందన వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినియోగదారుల చైతన్య సదస్సులో ఆయన మాట్లాడుతూ సంఘాలు పట్టణాల్లో, గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. వస్తువు కొనే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సంఘం అధ్యక్షుడు చీతిరాల సాంబశివరావు మాట్లాడుతూ వినియోగదారుడు వస్తువులు కొనేటప్పుడు తగు జాగ్రత్త వహించాలని ధరలు తూకము తోపాటు నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసి కొనుగోలు చేసిన వస్తువుకు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, నల్గొండ జిల్లా వినియోగదాల సంఘాల అధ్యక్షుడు హిమగిరి, ఏలే వెంకటేశ్వర్లు, గురవయ్య, పూర్ణచంద్రరావు, గోళ్ళ రంగయ్య పాల్గొన్నారు

### కమ్యూనిజం వైపు

## ప్రపంచ దేశాలు

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



**వలిగొండ-నవభూమి:** ప్రపంచ దేశాలు కమ్యూనిజం వైపు చూస్తున్నాయని, సమస్యల పరిష్కారానికి సోషలిజ మే మార్గమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. మండలకేంద్రంలో మంగళవా రం సీపీఎం జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారి విధానంతో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వంకోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం కావాలంటున్నారని, భవిష్యత్ కమ్యూనిజానికి మంచి రోజులు రాబోయే కాలం లో ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహించే ప్రజా పోరాటాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఇటీవల అమెరికాలో నూతనంగా ఏర్పడిన ట్రంప్ ప్రభుత్వం భారతీయులను దేశంనుంచి గెంటివేస్తుంటే ప్రధాని నరేంద్ర మోదీ వారితో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తోందన్నారు. మాటూరి బాలరాజు అధ్యక్షతన జరిగి న కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతిరెడ్డి, యాదగిరి, సైదులు, వెంకటేశం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయి

### ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

**తుర్కపల్లి-నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయని ఆలే రు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో అప్పులబాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మంద రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను ఆమె మం గళవారం పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడారు. అన్నం పెట్టే రైతు నేలమీద లేకపోతే భవిష్యత్‌లో కరు వు కాటకాలతో అల్లాడిపోయే ప్రమాదముందన్నారు. రాష్ట్రంలో అధికారుల లెక్కల ప్రకారం 434 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అధికారుల దృష్టికి, బయటకు రాని రైతు ఆత్మహత్యలు ఇంకా ఎన్నో ఉన్నాయన్నా రు. కేసీఆర్ ప్రభుత్వం రైతును రాజును చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మనోధైర్యానిచ్చే ప్రయత్నం చేయాలని, రైతుల అవసరాలను తీర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నెపురెడ్డి నరేందర్‌రెడ్డి, శాగర్ల పరమేశ్, మాజీ సర్పంచ్‌లు నాంసాని సత్యనారాయణ, వీరంతల గోవిందాచారి, ఇమ్మడి మల్లప్ప, మాజీ ఎంపీటీసీలు పలుగు ల నవీన్‌కుమార్, తలారి శ్రీనివాస్, యాకుబ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

